క్లుప్తంగా

నిధులు మంజూరు చేయాలి



మంత్రి హరీశ్‌రావుకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

జగదేవ్‌పూర్(గజ్వేల్): జగదేవ్‌పూర్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఆదివారం ఎంపీపీ బాలేషంగౌడ్, ఎంపీటీసీ కవిత శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, మండల కో–ఆప్షన్ సభ్యుడు ఏక్బాల్‌లు హైదరాబాద్‌లోని మంత్రి హరీశ్‌రావును కలిసి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మల్లేశం, కొండపోచమ్మ డైరెక్టర్ కనకయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భగవద్గీత గ్రంథాల అందజేత



ఎస్‌ఐకి భగవద్గీత అందిస్తున్న ప్రబోధ సేవా సమితి సభ్యులు

దుబ్బాక: ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక షాద్‌నగర్ ఆధ్వర్యంలో ఆదివారం దుబ్బాక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై మహేందర్, పోలీస్ సిబ్బందికి భగవద్గీత, అనుబంధ ఆధ్యాత్మిక గ్రంథాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రబోధ సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ.. ప్రతీ మనిషి జీవితంలో ఆధ్యాత్మికత, భక్తి, దేవునిపై నమ్మకం ఎంతో అవసరమన్నారు. భగవద్గీత పారాయణంతో ఎంతో జ్ఞానాన్ని సంపాదించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ప్రబోధ సేవా సమితి సభ్యులు శ్యామ్‌సుందర్, నాగర్జునరెడ్డి, తదితరులున్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండలంలోని లకుడారంలో పోచమ్మ ఆలయ నిర్మాణానికి బీసీ జిల్లా అధ్యక్షుడు కందూరి ఐలయ్య ఆదివారం రూ.10వేల విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కనకవ్వ, మాల కుల సంఘం నాయకులు సాయిలు, భూపాల్, కనకయ్య, దేవి యాదయ్య పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న కుమ్మర సంఘం నాయకులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): కులవృత్తిదారులను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తూ లక్ష రూపాయల సాయం అందజేస్తామని ప్రకటించడాన్ని హర్షిస్తూ సిద్దిపేట కుమ్మర సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని మొల్లమాంబ విగ్రహం వద్ద ఆదివారం సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావుల ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కుమ్మర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు దరిపల్లి శ్రీను, జిల్లా ఉపాధ్యక్షుడు నార్లపురం తిరుపతి, వృత్తి విభాగం అధ్యక్షుడు రవీందర్, నియోజకవర్గ ఇన్‌చార్జి నార్లపురం రామ్మోహన్, ప్రాజెక్టు ఇన్‌చార్జి నెల్లుట్ల విజయ్, జిల్లా నాయకులు కొలిపాక సంపత్, రేణికుంట రమేశ్, నియోజకవర్గ కో–కన్వీనర్ శనిగరం మహేశ్, పట్టణ అధ్యక్షుడు వర్కోలు రాములు, ఉపాధ్యక్షుడు రాంచంద్రం, దరిపల్లి నాగరాజు, దరిపల్లి ప్రసన్న, గోవిందారం అజయ్, దరిపల్లి వెంకటేశ్, యసరేని రమేశ్, రేణికుంట రాము, తిరుపతి, రాజు, పరశురాములు, సామనపల్లి వేంకటేశ్, వర్కోల్ మల్లేశం తదితరలు పాల్గొన్నారు.

రజకులు రాజకీయంగా రాణించాలి



చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

జగదేవ్‌పూర్(గజ్వేల్): చాకలి ఐలమ్మ స్ఫూర్తిగా రజకులు రాజకీయంగా రాణించాలని చాకలి ఐలమ్మ మనుమడు రాంచంద్రం అన్నారు. ఆదివారం మండలంలోని పీర్లపల్లి గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఎస్ఐ కృష్ణమూర్తితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర కీలకమన్నారు. భూ పోరాటం చేసి లక్ష ఎకరాలను పేదలకు పంచిన ఘనత ఐలమ్మకే దక్కిందన్నారు. రజకులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని, రాజకీయంగా రాణించాలని కోరారు. కార్యక్రమంలో రజక సంఘం మండల అధ్యక్షుడు ఎల్లేశ్, ప్రధాన కార్యదర్శి నర్సింలు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ మహేందర్‌రెడ్డి, సర్పంచ్ యాదవరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో భక్తుల సందడి

మండలాల్లోని ఆయా ఆలయాల్లో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. దుబ్బాకలో ఎల్లమ్మ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. హుస్నాబాద్ ఎల్లమ్మ ఆలయంలో భక్తులు పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. మేడిన్‌పూర్‌లో పెద్దమ్మ ఉత్సవాల్లో ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



హుస్నాబాద్: అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

హుస్నాబాద్: పట్టణంలో కొంగు బంగారమైన రేణుకా ఎల్లమ్మ దైవ దర్శనం కోసం ఆదివారం వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. క్యూలో నిలబడి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. క్యూలైన్‌లో ఉన్న భక్తులకు వలంటీర్లు తాగునీటిని అందించారు. అమ్మవారికి ఒడిబియ్యం, బోనాలు, చీరలు, గాజులు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. కోరిన కోర్కెలు తీర్చాలని అమ్మవారికి కానుకలు సమర్పించుకున్నారు. బైండ్ల పూజారులు ఎల్లమ్మ ఒగ్గు కథ చెబుతూ పట్నాలు వేశారు.

కనుల పండువగా పోచమ్మ బోనాలు

దుబ్బాకటౌన్: పట్టణంలోని రేణుకా ఎల్లమ్మ ఉత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున గోమాత పూజతో ఉత్సవాలు ప్రారంభమై గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య ప్రాశనం, ద్వారపాలక పూజ, అఖండ దీపారాధన, అగ్నిప్రతిష్ఠ, వాస్తు చతుశష్టి, మాల మంత్ర హవనం కార్యక్రమాలు వేద పండితులు జయరామశర్మ, రామకృష్ణ శర్మల నేతృత్వంలో ఘనంగా జరిగాయి. సాయంత్రం పోచమ్మకు పాటు గ్రామ దేవతలకు గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు కనుల పండువగా జరిగింది.



కొండపాక(గజ్వేల్): ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డితో నాయకులు తదితరులు



దుబ్బాకటౌన్: బోనాల ఊరేగింపులో భక్తులు

పెద్దమ్మ దయతో గ్రామం సుభిక్షంగా ఉండాలి

కొండపాక(గజ్వేల్): పెద్దమ్మ తల్లి దయతో గ్రామం సుభిక్షంగా ఉండాలని వేడుకున్నామని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. కుకునూరుపల్లి మండలంలోని మేదినీపూర్ గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో జరిగిన పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠోత్సవంలో ఆదివారం ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవి రవీందర్, ఎస్‌ఆర్‌ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణలు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎఫ్‌డీసీ చైర్మన్‌ను సభ్యులు సన్మానించారు. విగ్రహ ప్రతిష్ఠలు గ్రామాల్లో ఆధ్యాత్మికత వాతావరణాన్ని నెలకొల్పేందుకు దోహదపడుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

మిరుదొడ్డి(దుబ్బాక): దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే దేశ అభివృద్ధి సాధ్యపడుతుందని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చెప్యాలలో ఆదివారం దుబ్బాక ఆత్మగౌరవ యాత్ర నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చికెన్ కొడుతూ, మార్కెట్‌లో సరుకులు విక్రయిస్తూ, వంట చేస్తూ ఆయన గ్రామస్తులతో పార్టీ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుబ్బాక నియోజకవర్గంలో దివంగత చెరుకు ముత్యంరెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి తప్పా బీఆర్ఎస్ పాలనలో ఎక్కడ కూడా కనిపించడం లేదని విమర్శించారు. దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు



చెప్యాలలో చికెన్ కొడుతూ సందడి చేసిన చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి ఒరగబెట్టిందేమీ లేదని ఎద్దేవా చేశారు. దుబ్బాకలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్, వెంకట్‌స్వామిగౌడ్ పాల్గొన్నారు.

సన్మానం



సన్మానిస్తున్న మండల అధ్యక్షుడు రమేశ్ తదితరులు

కొండపాక(గజ్వేల్): వీఆర్‌ఏల సమస్యలు మంత్రి హరీశ్‌రావు ద్వారా సీఎం కేసీఆర్ దృష్టికి వెళ్లేలా కృషి చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని ఆదివారం వీఆర్‌ఏల సంఘం మండల అధ్యక్షుడు రమేశ్ శాలువాతో సన్మానించారు. ప్రభుత్వం వీఆర్‌ఏలకు పేస్కేల్ ఇస్తూ, రెగ్యులరైజ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో దుద్దెడలో జరిగిన ఓ శుభకార్యానికి హాజరైన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇచ్చిన మాట ప్రకారం పనులు చేయడం సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామన్న హామీ మేరకు చేసి చూపించారన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావులకు వీఆర్‌ఏలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమార్, ఉపసర్పంచ్ భాస్కర్, నాయకులు మంద శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి, నవీన్, స్వామి, వీఆర్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

మిరుదొడ్డి(దుబ్బాక): అక్బర్‌పేట–భూంపల్లి మండల కేంద్రంలో ఈ నెల 30న దుబ్బాక నియోజకవర్గస్థాయి దళిత ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు జెడ్పీటీసీ సూకూరి లక్ష్మిలింగం, దళిత ఆత్మీయ సమ్మేళనం చైర్మన్ ఆస యాదగిరి తెలిపారు. ఆదివారం మిరుదొడ్డిలో వారు మాట్లాడుతూ.. అక్బర్‌పేట–భూంపల్లి మండల కేంద్రంలోని ఎస్‌బీఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగే ఆత్మీయ సమ్మేళనానికి సిద్దిపేట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. దుబ్బాక దళితుల అభ్యున్నతికి కార్యాచరణ అంశాలపై సమ్మేళనంలో చర్చించనున్నట్లు వెల్లడించారు. ఆత్మీయ సమ్మేళనానికి దుబ్బాక నియోజకవర్గం



మాట్లాడుతున్న సమ్మేళనం చైర్మన్ యాదగిరి

నుంచి దళితలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో దళిత ఆత్మీయ సమ్మేళనం కన్వీనర్లు శ్రీరాములు, యాదగిరి, శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ స్వామి, ధర్మారం మల్లయ్య, నితిన్, చంద్రం పాల్గొన్నారు.

బెజ్జంకిలో ఉచిత వైద్య శిబిరం



ఎస్ఐ ప్రవీణ్‌రాజుకు పరీక్షలు చేస్తున్న సిబ్బంది

బెజ్జంకి(సిద్దిపేట): ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని బెజ్జంకి ఎంపీపీ లింగాల నిర్మల సూచించారు. లింగాల లక్ష్మణ్ యువసేన ఆధ్వర్యంలో ఆదర్శ హాస్పిటల్ కరీంనగర్ సహకారంతో ఆదివారం బెజ్జంకిలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ ద్యావనపెల్లి మంజులతో కలిసి ఎంపీపీ ప్రారంభించారు. అనంతరం ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో బెజ్జంకి ఎస్ఐ ప్రవీణ్‌రాజ్, ఏఎంసీ చైర్మన్ రాజయ్య, స్థానిక ఎంపీటీసీ గుబిరె శారద, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, ప్యాక్స్ వైస్ చైర్మన్ రమేశ్, తిరుపతి, శ్రీనివాస్, రాజు, చెన్నారెడ్డి, మోహన్, బూర రాజు, పరశురాములు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

తంజీమ్ ఎన్నికలు నిర్వహించాలి



వినతిపత్రం అందజేస్తున్న ముస్లిం యువకులు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సిద్దిపేట తంజీమ్ ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించాలని సిద్దిపేట ముస్లిం యువత డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం తంజీముల్ మజీద్‌లో వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే అత్యంత పురాతనమైన ముస్లిం సంఘంగా గుర్తింపు పొందిన తంజీమ్ కొంతమంది స్వార్థపూరిత నిర్ణయాలతో ముస్లిం సమాజానికి మేలు జరగడం లేదన్నారు. 2016 నుంచి సిద్దిపేట వార్డుల్లో ఉన్న మజీద్‌లలో సదర్‌లను ఎన్నికల పద్ధతిలో కాకుండా ఇష్టమున్న వారిని ఎంపిక చేస్తున్నారన్నారు. ముస్లిం సమాజ హితం కోసం ఈ సారి ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో సిద్దిపేట ముస్లిం యువత ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో అలీ, అజీమ్, సద్దాం, పాషా, అతీక్, వివిధ వార్డులో నుంచి వచ్చిన ముస్లిం యువత ఉన్నారు.

సబ్సిడీపై విత్తనాలు


చిన్నకోడూరు(సిద్దిపేట): చిన్నకోడూరులోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో సబ్సిడీపై జీలుగ, జనుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి జయంత్ కుమార్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. 30 కిలోల విత్తనాలు కలిగిన బస్తాలు అందుబాటులో ఉన్నాయన్నారు. విత్తనాలు కావాల్సిన రైతులు తమ పట్టాదారు పాసుపుస్తకాల జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్‌లు తీసుకొచ్చి విత్తనాలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే సబ్సిడీ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఎంపీని విమర్శించడం సరికాదు


మిరుదొడ్డి(దుబ్బాక): మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డికి లేదని మండల కో–ఆప్షన్ మెంబర్ ఎండీ అహ్మద్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అల్వాల్‌లో ఆయన మాట్లాడుతూ.. దుబ్బాక నియోజకవర్గంలో ఎక్కడ తన ఉనికిని కోల్పోతానో అనే భయంతోనే దుబ్బాక ఆత్మ గౌరవయాత్ర పేరుతో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై విమర్శంచమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి కేవలం ఎంపీతోనే సాధ్యమన్నారు. యాత్ర పేరుతో ప్రజలను అయోమయానికి గురిచేస్తున్న శ్రీనివాస్‌రెడ్డికి ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దిలీప్‌రెడ్డి ఉన్నారు.

రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తాం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ సూచించిన ఆశయాలను కొనసాగిస్తామని టీపీసీసీ సభ్యుడు దరిపల్లి చంద్రం అన్నారు. సిద్దిపేటలో ఆదివారం రాజీవ్‌గాంధీ 32వ వర్ధంతి సందర్భంగా పొన్నాల వద్ద రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చంద్రం మాట్లాడుతూ.. దేశ ప్రయోజనాల కోసం ఎన్నో ఆర్థిక సంస్కరణ తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ రాజీవ్ గాంధీకి దక్కుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు రాజీవ్ గాంధీని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి నాయకులు కార్యకర్తలు ప్రతి గడపగడపకూ వెళ్లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను వివరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు గంప మహేందర్, అత్తు ఇమామ్, ముద్దం లక్ష్మి, నాయిని నరసింహారెడ్డి, దాస్ అంజయ్య, మార్క సతీశ్‌గౌడ్, భిక్షపతి, రాగుల కనకయ్య, మెరుగు రాజు, రజినీ, స్రవంతి, ఫయాజ్, తదితరు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు



దుబ్బాక: నివాళులర్పిస్తున్న కత్తి కార్తీక

దుబ్బాక: పట్టణంలో కాంగ్రెస్ నాయకురాలు కత్తి కార్తీకగౌడ్ రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని వంద పడకల ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, జ్యూస్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్త దేవిరెడ్డి, భూపాల్‌గౌడ్, శ్రీనివాస్‌రావు, శేఖరం, ఎల్లం, ఆమోస్, తదితరులున్నారు.

చేర్యాల(సిద్దిపేట): పట్టణ కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు, మున్సిపల్ కౌన్సిలర్ చెవిటి లింగం, నాయకులు తుమ్మలపల్లి సంజీవులు, బుడిగె రమేశ్‌గౌడ్, కాటం శ్రీనివాస్, మౌళి, యాదగిరి, మల్లేశం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఆర్‌ను సద్వినియోగం చేసుకోండి

హుస్నాబాద్: ఇంట్లో ఉన్న పాత, నిరుపయోగ వస్తువులను ఖాళీ చేసి ట్రిపుల్ ఆర్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత అన్నారు. ఆదివారం పట్టణంలోని 3వ వార్డులో ఆర్‌ఆర్‌ఆర్ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం 3, 15వ వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. ఇంట్లో ఉన్న పుస్తకాలు, చెప్పులు, ప్లాస్టిక్ వస్తువులతో పాటు పాడి చెత్తకు సంబంధించిన వస్తువులను కేంద్రానికి అందించి ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రోడ్లపై భవన నిర్మాణానికి సంబంధించిన చెత్తను వేయకూడదన్నారు. తడి చెత్తతో ఎరువును తయారు చేసి ఇంట్లో పెంచుకుంటున్న మొక్కలకు వేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య, కౌన్సిలర్ స్వర్ణలత, మాజీ ఎంపీపీ వెంకట్, కో ఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్‌రెడ్డి, అయూబ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, స్థానికులు పాల్గొన్నారు.



ట్రిపుల్ ఆర్ కేంద్రంలో పాత వస్తువులను అందిస్తున్న స్థానికులు

సరస్వతీ మాత ఆశీస్సులు ఉండాలి



అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠలో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ తదితరులు

హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హుస్నాబాద్: చదువుల తల్లి సరస్వతి ఆశీస్సులు విద్యార్థి లోకానికి ఉండాలని తద్వారా మేధా సంపతిని పెంచుకోవచ్చని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ అన్నారు. పెద్ద బడి వజ్రోత్సవాల్లో భాగంగా ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో 1974–75 పదో తరగతి పూర్వ విద్యార్థులు నిర్మించి ఏర్పాటు చేసిన పాలరాతి సరస్వతి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. వేద మంత్రాలతో శాస్త్రబద్ధంగా విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చక్కటి సరస్వతి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆయన సరస్వతి శ్లోకం, మంత్రం పూర్వ విద్యార్థులకు చదివి వినిపించారు. 75 సంవత్సరాల వజ్రోత్సవాలు సప్తాహంతో ముగియలేదని, ఏడాది పాటు పూర్వ విద్యార్థుల సమ్మేళనాలు, ఇతర కార్యక్రమాలతో కొనసాగుతాయన్నారు. వజ్రోత్సవాలు పూర్వ విద్యార్థుల్లో చైతన్యాన్ని, ఐకమత్యాన్ని పెంచిందని ఎమ్మెల్యే సతీశ్ కుమార్ కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, పాఠశాల హెచ్‌ఎం బండారి మనీల, వజ్రోత్సవ కమిటీ కన్వీనర్ కొండ లక్ష్మణ్, ఎక్సైజ్ డిప్యూటీ సూపరింటెండెంట్ అయిలేని శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, మాజీ సర్పంచ్ కేడం లింగమూర్తి, స్ఫూర్తి అసోసియేషన్ అధ్యక్షుడు పందిల్ల శంకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిత్తారి రవీందర్, 1974–75 బ్యాచ్ పూర్వ విద్యార్థుల కన్వీనర్ కొత్తపల్లి దేవేందర్, పూర్వ విద్యార్థులు, పూర్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి అండగా..

ములుగు(గజ్వేల్): మండలం అన్నసాగర్ గ్రామానికి చెందిన గూడెం నర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గజ్వేల్ రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ కర్ణాకర్‌రెడ్డి, క్లబ్ అధ్యక్షుడు బాపురెడ్డి, సభ్యుడు ప్రభాకర్‌రెడ్డిలు ఆదివారం మృతుడి కుటుంబీకులను ఓదార్చి రూ.10వేల నగదు, 25 కిలోల బియ్యం అందజేశారు. అదేవిధంగా బీజేపీ నాయకులు అరుణ్‌కుమార్‌రెడ్డి, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు సాయికిరణ్, నాయకులు సత్యంయాదవ్, బలరాంలు కలసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.3వేల నగదు, 25 కిలోల బియ్యం అందజేశారు.

ఆర్థికసాయం

మద్దూరు(హుస్నాబాద్): దూల్మిట్ట మండలం తోర్నాల గ్రామానికి చెందిన నిరుపేద పద్మశాలి సామజిక వర్గమైన బొద్దుల మహేశ్ కేన్సర్ వ్యాధితో మరణించగా, మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగపూరి కిరణ్‌కుమార్ ఆదివారం రూ.10వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో కాళిదాసు, గోనెపల్లి పరశురాములు, గోనెపల్లి రమేశ్, శ్రీను, బింగి నాగభూషణం, మురళి, కనకయ్య, సంతోష్, సాంబయ్య, మల్లేశం, మహాదేవ్, వేణు, బాపూరాజ్, వెంకటేశ్, రాజు, అజయ్, ఉదయ్‌కుమార్, నరేందర్, నాగరాజు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న రోటరీ ప్రతినిధులు

సమస్యల పరిష్కారానికి చొరవ చూపండి

గజ్వేల్: డీఎస్సీ–2008 మెరిట్ అభ్యర్థులకు హైకోర్టు ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని ఆ సంఘం నాయకులు ఆదివారం గజ్వేల్‌లో రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గతేడాది సెప్టెంబర్ 27న ఇచ్చిన ఈ తీర్పును ప్రభుత్వం అమలు చేస్తే తమ బతుకులు బాగుపడతాయన్నారు. కార్యక్ర మంలో అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉమామహేశ్వర్‌రెడ్డి, నాయకులు సుదర్శన్, భిక్షపతి, యాదయ్య పాల్గొన్నారు.

హెల్మెట్లు పంపిణీ

దుబ్బాకరూరల్: మండలంలోని రాజక్కపేట గ్రామంలో కేఆర్‌ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కోమటిరెడ్డి రజనీకాంత్‌రెడ్డి సహకారంతో ఆదివారం యువతకు హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ డీసీపీ మహేందర్ హాజరై హెల్మెట్లు అందజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ.. ప్రతి ద్విచక్రవాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. యువత బైక్‌లను అతి వేగంగా నడపకూడదన్నారు. అతివేగం చాలా ప్రమాదకరమని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా హెల్మెట్లు పంపిణీ చేస్తున్న రజనీకాంత్‌రెడ్డిని పలువురు అభినందించారు. ఈ సందర్భంగా రజనీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు తనవంతు సాయం చేయాలనే ఉద్దేశంతోనే సంస్థను స్థాపించానన్నారు. నియోజకవర్గంలోని ప్రతీ యువతకు హెల్మెట్లు అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సీఐ కృష్ణ, ఎస్ఐ మహేందర్, ఎంపీటీసీ మమతరాజిరెడ్డి, సర్పంచ్ పద్మ, నర్సింహారెడ్డి, కర్ణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



హెల్మెట్లు పంపిణీ చేస్తున్న రజనీకాంత్‌రెడ్డి, అడిషనల్ డీసీపీ మహేందర్

ఉత్సవాలకు ఆలయం ముస్తాబు



ముస్తాబైన ఆలయం

మద్దూరు(హుస్నాబాద్): వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠోత్సవాలకు సర్వం సిద్ధమైంది. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఇబ్బంది లేకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. మండలంలోని గాగ్గిళ్లాపూర్‌లో ఈ నెల 22 నుంచి 24 వరకు గణపతి, పద్మావతి, అలివేలు మంగ సమేత వేంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ఆలయాన్ని రంగులతో తీర్చిదిద్దారు.

రోజువారీ కార్యక్రమాలు

వైదిక నిర్వహణలో 22 సోమవారం ఉదయం 11 గంటలకు గణపతిపూజ, వరుణానయం, పుణ్యాహవచనం, రక్షాబంధనం, పంచగవ్యప్రాశన, మాతృకాపూజ, అఖండ దీపస్థాపన, వాస్తు, యోగినీ, నవగ్రహ, క్షేత్రపాలక, సర్వతోభద్ర, దేవతాహ్వానం, అగ్నిప్రతిష్ఠ, జలాధివాసం, తీర్థప్రసాద, వినయియోగం, 23 మంగళవారం ఉదయం 8 గంటల నుంచి స్థాపిత దేవతాపూజ, మాతృ, వాస్తు, యోగినీ, నవగ్రహ, క్షేత్రపాలక, సర్వతోభద్ర, పీఠోపరి దేవతా హవనం, అగ్న్యుత్తారణ, ప్రసాద సంస్కారం, ధాన్యాధివాసం, పుష్పాధివాసం, శయ్యాధివాసం, తీర్థప్రసాద వినియోగం,

24 బుధవారం ఉదయం 6గంటల నుంచి స్థాపిత దేవతాపూజ, హవనం, ఉదయం 8–57ని.లకు పునర్వసు నక్షత్రయుక్త మిథున లగ్న పుష్కరాంశ సుముహూర్తమున గణపతి, అలివేలుమంగ వేంకటేశ్వరస్వామి వార్ల యంత్రప్రతిష్ఠ, మూర్తి ప్రతిష్ఠ, దృగ్బలి, బలిప్రదానం, పూర్ణాహుతి, ఉదయం 11గంటలకు పద్మావతి అలివేలుమంగా సమేత వేంకటేశ్వరస్వామి శాంతి కల్యాణం, మహాన్నదాన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.